క్లుప్తంగా

గొడవర్రులో పొలంబడి



తాడేపల్లిరూరల్: దుగ్గిరాల మండల పరిధిలోని గొడవర్రు గ్రామంలో డాక్టర్ వైఎస్సార్ పొలం బడి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి తెనాలి ఏడీఏ హైమావతి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆమె పొలం బడి ముఖ్యోద్దేశాన్ని, విత్తన శుద్ధి ఎలా చేసుకోవాలి, విత్తన శుద్ధి చేసుకోవడం వలన కలిగే లాభాలను రైతులకు వివరించారు. పురుగు మందుల వాడకంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సూచించారు. మండల వ్యవసాయ అధికారి పి.శిరీష మాట్లాడుతూ పొలంబడిలో రైతులకు 50 శాతం సబ్సిడీపై జీవ శిలీంద్ర నాశిని సూడో మోనాస్‌ను రైతులకు అందజేసి వాటిని ఏవిధంగా ఉపయోగించాలో సూచించారు. సూడోమోనాస్‌ను వాడడం వల్ల వరిలో వచ్చే అగ్గితెగులు, పాము పొడ, ఆకుమచ్చ తెగుళ్లను అరికట్టవచ్చని వివరించారు. కార్యక్రమంలో ఎఈఓ ఎ.రమేష్, గ్రామ వ్యవసాయ అధికారి సీహెచ్ పవన్, పొలంబడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

యూవిన్ పోర్టల్‌లో వ్యాక్సిన్ నమోదు తప్పనిసరి

ఫిరంగిపురం: వ్యాక్సిన్ వేయించుకున్న వారి వివరాలు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ సుబ్బరాజు అన్నారు. మండలంలోని వేములూరిపాడు గ్రామంలోని సబ్‌సెంటర్‌ను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సబ్ సెంటర్‌లో నిర్వహిస్తున్న ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. రికార్డులు తనిఖీచేశారు. అనంతరం ఇటీవల మిషన్ ఇంద్రధనస్సులో భాగంగా ఎందరికి వ్యాక్సిన్ వేశారో వారి వివరాలు పరిశీలించారు. హైరిస్క్ ఉన్న గర్భిణులు ఎలాంటి జాగ్రత్తలు పాటించాలో తెలియజేశారు. సబ్‌సెంటర్‌కు వచ్చి బీపీ, షుగర్, థైరాయిడ్ పరీక్షలు చేయించుకోవాలని, 9వ నెల నిండగానే ఆరోగ్య సిబ్బంది సూచనల మేరకు వైద్యశాలలో చేరాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారి టి.ఎస్తేరురాణి, హెచ్ఎస్ అబ్దుల్ రెహమాన్, మేల్ అసిస్టెంట్ బాబురావు, ఎంఎల్‌హెచ్‌పీ స్వప్న, ఏఎన్ఎం అంతోనిరాణి, ఆశాలు సుజాత, జోజమ్మ, పద్మ, శాంతరాణి, శాంతకుమారి పాల్గొన్నారు.

రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తాం: తహసీల్దార్

తాడేపల్లిరూరల్: ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నీరు నిలిచిన పొలాలను పరిశీలిస్తామని తహసీల్దార్ మల్లేశ్వరి చెప్పారు. దుగ్గిరాల మండలం చిలువూరు గ్రామంలో వరి పంట పొలాల్లో నీరు నిలిచిన విషయాన్ని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జొన్నా శివశంకరరావు తహసీల్దార్ మల్లేశ్వరి దృష్టికి గురువారం తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఆమె పంటపొలాలను పరిశీలించి రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జెట్టి బాలరాజు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.నాగమల్లేశ్వరరావు, రైతు సంఘం మండల కార్యదర్శి వై.బ్రహ్మేశ్వరరావు, కౌలు రైతు సంఘం మండల అధ్యక్షులు ఎస్. యోగేశ్వరరావు, కౌలు రైతు సంఘం నాయకులు బి.అమ్మిరెడ్డి, ఎం.కోటేశ్వరరావు, కర్రి దావీదు, జి. బాలచంద్రుడు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు ఆటల పోటీలు

పొన్నెకల్లు(తాడికొండ): ప్రత్యేక అవసరాలు గల బాలబాలికలకు ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పించి ఉత్తమ విద్యను అందిస్తుందని పొన్నెకల్లు జెడ్పీ ఉన్నత పాఠశాల పీఈటీ రాజారెడ్డి అన్నారు. తాడికొండ మండలం పొన్నెకల్లు జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రత్యేక అవసరాలు గల బాలబాలికలకు రన్నింగ్, షాట్‌పుట్, లాంగ్ జంప్, జావలిన్ త్రో విభాగాలలో ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన చిన్నారులను జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీలకు ఎంపిక చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాజీ ఐఈఆర్‌పీలు ఎం యల్లమంద, షేక్ షమీమున్నీసా పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నా భూమి..నా దేశంపై అవగాహన ర్యాలీ

తాడేపల్లిరూరల్: తాడేపల్లి రూరల్ పరిధిలోని కేఎల్‌యూ ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ఆధ్వర్యంలో ప్రాతూరులో నా భూమి..నా దేశం అనే కార్యక్రమంపై అవగాహన ర్యాలీ గురువారం నిర్వహించారు. ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ ఎం.సుమన్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఆదేశాల మేరకు కేఎల్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రాతూరులో మొక్కల ప్రాముఖ్యతను తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించి గ్రామస్తులకు మొక్కలపై అవగాహన కల్పించామన్నారు. విద్యార్థులు గ్రామంలో రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటారు. మొక్కలు నాటిన ఇసిఇ విభాగ విద్యార్థులను, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ప్రొఫెసర్ శ్రీకాంత్‌రెడ్డి, జి.చంద్రశేఖర్‌లను వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథివర్మ, ప్రొవైస్ చాన్సలర్ డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు అభినందించారు.

యార్డు స్థలం తమదంటూ

అధికారులకు నోటీసులు

- ఆధారాలు చూపని వైనం
- ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్న ఎమ్మెల్యే ఆర్కే

మంగళగిరి: మంగళగిరి తాడేపల్లి నగర ప్రజలకు ఆరోగ్యాన్ని ఆహ్లాదాన్ని అందించేందుకు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే), నగర పాలక సంస్థ అధికారులు కృషి చేస్తున్నారు. ఇందు కోసం నగరానికి మధ్యలో నిడమర్రు రైల్వే గేటు ఆనుకుని ఉన్న డంపింగ్ యార్డు స్థలంలోని చెత్తను ఖాళీ చేసి ఉద్యానవనంగా మార్చేందుకు సిద్ధమవుతుండగా ఓ ప్రైవేటు వ్యక్తి డంపింగ్ యార్డు స్థలం తమదంటూ అధికారులకు కోర్టు ద్వారా నోటీసులు జారీ చేయడం నగర ప్రజలను ఆశ్చర్యానికి గురిచేసింది. విజయవాడకు చెందిన మహ్మద్ అఫ్జల్ స్థలం తమది అంటూ ఎలాంటి రికార్డులు లేకుండా జిల్లా కలెక్టర్, తహసీల్దార్, నగర పాలక సంస్థ కమిషనర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీలకు నోటీసులు జారీ చేయడం గమనార్హం. గతంలోను డంపింగ్ యార్డు స్థలం తాము కొనుగోలు చేశామంటూ కొందరు నకిలీ దస్తావేజులు సృష్టించి మున్సిపల్ అధికారులకు చూపారు. అధికారులు వెంటనే రిజిస్ట్రేషన్లను రద్దు చేయించిన ఘటనలున్నాయి. తాజాగా



డంపింగ్ యార్డును గ్రావెల్‌తో చదును చేసిన దృశ్యం

విజయవాడకు చెందిన మహ్మద్ అఫ్జల్ అధికారులకు ఎలాంటి రికార్డులు, ఆధారాలు చూపకుండా 1945 నుంచి డంపింగ్ యార్డు స్థలం తమ తాత షేక్ అబ్దుల్ రహీమ్‌దని అంటూ నోటీసులు జారీ చేయడం విశేషం.

డంపింగ్ యార్డుకు 2 ఎకరాల 32 సెంట్లు 29వ తేదీ మార్చి 1986లో మున్సిపాల్టికి రెవెన్యూ అధికారులు కేటాయించారు. అప్పటి నుంచి మున్సిపాల్టి డంపింగ్ యార్డుగా స్థలాన్ని వినియోగిస్తుంది. నగరం మధ్యలో ఉన్న డంపింగ్ యార్డులోని చెత్త కారణంగా నిడమర్రు రోడ్డులో రాకపోకలు సాగించే ప్రజలు ఇబ్బందులు పడుతుండగా చుట్టుప్రక్కల ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని యార్డులోని చెత్తను తరలించి వెంటనే ఉద్యానవనంగా మార్చి నగర ప్రజలకు ఆహ్లాదాన్ని, ఆరోగ్యాన్ని అందించేలా తీర్చిదిద్దాలని అధికారులకు ఎమ్మెల్యే ఆర్కే సూచించారు. అధికారులు వెంటనే యార్డులోని చెత్తను తరలించి శుభ్రపరచారు.

ప్రైవేట్ వ్యక్తులకు హక్కుల్లేవ్..

డంపింగ్ యార్డు స్థలం తమ తాతది అంటూ విజయవాడకు చెందిన మహ్మద్ అఫ్జల్ నుంచి వచ్చిన నోటీసులు ఇచ్చారు. ప్రభుత్వం స్థలం సేకరించి పరిహారం చెల్లించినట్లు స్పష్టంగా రికార్డులున్నాయి. డంపింగ్ యార్డు స్థలంపై ప్రైవేటు వ్యక్తులకు ఎలాంటి హక్కులు లేవు. స్థలం తమదని చెబుతూ నోటీసులు జారీ చేసిన మహ్మద్ అఫ్జల్ సైతం తమకు ఎలాంటి రికార్డులు చూపలేదు.

–యు శారదాదేవి, కమిషనర్

నకిలీ అని తేలితే చర్యలు

డంపింగ్ యార్డు స్థలం ప్రభుత్వం సేకరించి మున్సిపాల్టికి అప్పగించినట్లు స్పష్టంగా రికార్డులున్నాయి. నకిలీ దస్తావేజులతో రిజిస్ట్రేషన్‌లు చేసినట్లు తేలితే అప్పుడు రిజిస్ట్రేషన్‌కు సహకరించిన అధికారులతోపాటు రికార్డులు సృష్టించిన వారిపై చట్టపరమైన, క్రిమినల్ చర్యలు తీసుకుంటాం. డంపింగ్ యార్డు స్థలం ఉద్యానవనంగా అభివృద్ధి పరచి నగర ప్రజలకు ఆహ్లాదం, ఆరోగ్యం అందించేలా చర్యలు తీసుకుంటున్నాం.

– ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే), ఎమ్మెల్యే

అవయవదానంపై ప్రజల్లో మరింత అవగాహన

అఖిల భారత శరీర అవయవ దాతల సంఘం వ్యవస్థాపకురాలు డాక్టర్ గూడూరు సీతామహాలక్ష్మి

మంగళగిరి: అవయవదానంపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సావిత్రిభాయ్ పూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్, అఖిల భారత శరీర అవయవ దాతల సంఘం వ్యవస్థాపకురాలు డాక్టర్ గూడూరు సీతామహాలక్ష్మి అన్నారు. కార్పొరేషన్ పరిధి ఆత్మకూరు నిర్మలా ఫార్మసీ కళాశాలలో గురువారం ఈనెల 13వ తేదీన ప్రపంచ అవయవదానం దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ సీతామహాలక్ష్మి మాట్లాడుతూ గతంలో శరీరం మాత్రమే దానం చేసేవారని, ప్రస్తుత సమాజంలో అవయవదానానికి కూడా అనేక మంది ముందుకు రావడం అభినందనీయమన్నారు. అవయవదానంపై సమాజంలో విస్తృత ప్రచారం కల్పించి ప్రజలకు మరింత అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తన మరణానంతరం తమ దేహాలను దానం చేసేందుకు అంగీకారం తెలిపిన కృష్ణారావు, పాండు రంగారావు దంపతులతోపాటు పలువురిని ఆమె అభినందించారు. ఒక వ్యక్తి అవయవాలతో 18 మంది వ్యక్తులకు పునర్జన్మ కలిగించే అవకాశం ఉందన్నారు. అవయవ దానాలపై అపోహలను విడనాడి అందరూ ముందుకు వచ్చి సమాజంలోని తోటి వారికి సహాయపడాలని కోరారు. ఫార్మసీ కళాశాల అనాలసిస్ విభాగం, జాతీయ సేవా పథకం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ గూడూరు సీతామహాలక్ష్మిని సత్కరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ జి నిర్మలజ్యోతి, ప్రిన్సిపల్ డాక్టర్ అబ్దుల్ రెహ్మాన్, ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు, ప్రొఫెసర్లు రత్నశ్రీ, పి దేవి, హెచ్ఓడీ డాక్టర్ పద్మావతి, ప్రోగ్రామ్ అధికారి రేకా నరేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ గూడూరు సీతామహాలక్ష్మిని సత్కరిస్తున్న దృశ్యం

సీఎం జగన్ పాలనలో అన్ని కులాలకు సమన్యాయం

వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్



నూతనంగా సొసైటీ ప్రెసిడెంట్‌ల ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్న కత్తెర సురేష్‌కుమార్,

మేడికొండూరు: అన్ని కులాలకు సమన్యాయం చేస్తూ పారదర్శకపాలన అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. మండలంలోని పేరేచర్ల, పొట్లపాడు సహకార పరపతి సంఘాల అధ్యక్షుల ప్రమాణస్వీకార మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత పేరేచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్‌గా పేరేచర్లకు చెందిన షేక్ గాలిబ్ షరీఫ్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సురేష్‌కుమార్ చేతులమీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. డైరెక్టర్‌లుగా డోకిపర్రు గ్రామానికి చెందిన ఉడతా శంకర్, పేరేచర్లకు చెందిన బైరపనేని సాంబశివరావులు నియమితులయ్యారు. మేడికొండూరులో పొట్లపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్‌గా మేడికొండూరుకు చెందిన పాములపాటి జయరావు బాధ్యతలు స్వీకరించారు. కత్తెర సురేష్‌కుమార్ చేతులు మీదుగా జయరావు నియామకపత్రం అందుకున్నారు. డైరెక్టర్‌లుగా జంగంగుంట్లపాలెంకు చెందిన ఆళ్ల బాపిరెడ్డి, కొర్రపాడుకు చెందిన ఎస్ జార్జిరాజులు నియమితులయ్యారు. సురేష్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కష్టపడే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. రాన్ను ఎన్నికల్లో ప్రతిపక్షపార్టీకి ప్రజలు సరైన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు కందుల సిద్ధయ్య, ఎంపీపీ మన్నవ స్వప్నరాజేష్, వైస్ ఎంపీపీ భవనం రాజశేఖరరెడ్డి, మండల కన్వీనర్ తాళ్లూరి వంశీకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ బాజీ, ప్రచార కమిటీ మండల బాధ్యులు బీవీ సుబ్బారెడ్డి, మండల మహిళ అధ్యక్షురాలు కాసు విజయమ్మ, జంగ్రాసుపల్లి నాగేశ్వరరావు, గడ్డం రాంబాబు, మన్నవ రాజేష్, అబ్బాస్, ఆవుల సంజీవరెడ్డి, కోక అర్జునరావు, తమనంపల్లి శాంతయ్య, ముత్యాల బాలస్వామి, ఉడతా ప్రభాకర్, డోకిపర్రు గ్రామ సర్పంచ్ కొండెపోగు సామ్రాజ్యం, సుభాని తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన



ఉండవల్లిలో గుంటూరు చానల్‌పై నిర్మిస్తున్న బీటీ రోడ్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆర్కే

తాడేపల్లిరూరల్: గుంటూరు చానల్ హెడ్‌స్లూయిస్ నుంచి కొండవీటి వాగు ఎత్తిపోతల స్కీమ్ వరకు నిర్మిస్తున్న బీటీ రోడ్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) కమిషనర్ శారదాదేవితో కలసి గురువారం పరిశీలించారు. ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, గతంలో ఇలాంటి అభివృద్ధి ఎప్పుడూ జరగలేదని అన్నారు. కొంతమంది రాజకీయనాయకులు విమర్శిస్తున్నారని, ఆ విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. ఉండవల్లిలో ఎన్నో సంవత్సరాల నుంచి గుంటూరు చానల్ కరకట్ట వెంబడి రహదారి లేక తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, స్థానికులు మా దృష్టికి తీసుకురావడంతో రెండేళ్లలో బీటీ రోడ్‌గా మారుస్తామని హామీ ఇచ్చామని, తొలుత గ్రావెల్ రోడ్ నిర్మించి ఆ తరువాత మరోసారి గ్రావెల్ రోడ్‌ను ఏర్పాటు చేసి అనంతరం బీటీ రోడ్ నిర్మాణం చేస్తున్నామని, ఇప్పటి వరకు రోడ్డు వెంబడి విద్యుత్‌దీపాలతో సహా రూ.2.5 కోట్లు ఖర్చుచేసినట్లు ఎమ్మెల్యే ఆర్కే తెలిపారు. గుంటూరు చానల్‌పై నిర్మిస్తున్న రహదారికి ఒకవైపు దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి, మరోవైపు ప్రజానాయకుడు వంగవీటి మోహనరంగా పేర్లు పెట్టనున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో డీఈ కృష్ణారెడ్డి, ఏఈ కిషోర్, ఉండవల్లి సచివాలయ సెక్రటరి రాధాకుమారి, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఇప్పటంలో రోడ్ల పరిశీలన

మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని ఇప్పటంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన బీటీ రోడ్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే ఆర్కే అధికారులతో కలసి పరిశీలించారు.

అక్రమంగా ఇసుక సరఫరా చేస్తున్న లారీ సీజ్

తాడికొండ:అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీని ఎస్ఈబీ అధికారులు సీజ్ చేసి తమకు అప్పగించినట్లు సీఐ జి శ్రీనివాసరావు తెలిపారు. తుళ్లూరు మండలం ఉద్దండరాయుని పాలెం నుంచి వస్తున్న లారీని తాడికొండ అడ్డరోడ్డులో ఆపి తనిఖీలు నిర్వహించారు. బిల్లులు లేకపోవడాన్ని గుర్తించి కేసు నమోదు చేసిన ఎస్ఈబీ అధికారులు తమకు అప్పగించినట్లు సీఐ తెలిపారు.

నులి పురుగుల నివారణతోనే ఆరోగ్యం

అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ బి సుబ్బారావు



మంగళగిరిలో మాత్రలు పంపిణీ చేస్తున్న అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ సుబ్బారావు



ఫిరంగిపురంలో మాత్రను మింగిస్తున్న జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి సుబ్బరాజు



దుగ్గిరాలలో మాత్రలు అందజేస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి అరుణ

మంగళగిరి: ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ బి సుబ్బారావు అన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా నగరంలోని గణపతినగర్‌లో ఉన్న వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ ఆధ్వర్యాన వీవర్స్ కాలనీలోని ఉన్నత పాఠశాలలో గురువారం ఆల్బెండజోల్ మాత్రల పంపిణీని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనంలో చిరుతిళ్లు ఎక్కువ తినడం కారణంగా అరుగుదల తక్కువగా ఉంటుందన్నారు. అందువల్ల విద్యార్థులు శారీరకంగా, మానసికంగా రాణించలేకపోయే ప్రమాదం ఉందన్నారు. విద్యార్థులు హుషారుగా రాణించేందుకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న మాత్రలను వేసుకోవడం ద్వారా అరుగుదల పెరుగుతుందన్నారు. తద్వారా విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారన్నారు. నగరంలోని ఆయా పాఠశాలల్లో జరిగిన కార్యక్రమాల్లో ఆయా వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ల మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫిరంగిపురంలో

ఫిరంగిపురం: నులి పురుగు నివారణతోనే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండగలుగుతారని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ సుబ్బరాజు అన్నారు. మండలంలోని నుదురుపాడు జెడ్పీ పాఠశాలలో గురువారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఆల్బెండజోల్ మాత్రను మింగడం ద్వారా నులి పురుగుల నివారణ సాధ్యమవుతుందని చెప్పారు. దాని ద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఉండటమే కాకుండా రక్తహీనతను నివారించవచ్చని తెలిపారు. అనంతరం విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి ఫరీనాబేగం, సర్పంచ్ జి.నాగమల్లేశ్వరి, సీహెచ్‌వో వెంకటలక్ష్మి, ఎంపీహెచ్ఈవో లూర్దురాజు, హెచ్ఎస్ అబ్దుల్ రెహమాన్, ఆరోగ్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాడేపల్లిరూరల్: విద్యార్థుల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని, వారికి క్రమం తప్పకుండా అన్ని రకాల వైద్యపరీక్షలను ప్రభుత్వం అందిస్తోందని దుగ్గిరాల జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి అరుణ అన్నారు. గురువారం దుగ్గిరాల ప్రభుత్వ వైద్యులు డాక్టర్ అబ్దుల్ రహమాన్, డాక్టర్ ఇందిర ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో నులి పురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలు అందజేశారు. అనంతరం దుగ్గిరాల జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు ఆమె స్వయంగా ఆల్బెండజోల్ మాత్రలు అందజేశారు. కార్యక్రమంలో దుగ్గిరాల ఎంపీడీఓ కుసుమ శ్రీదేవి, ఎంఈఓ శ్రీనివాసరావు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

రాయపూడి(తాడికొండ): నులిపురుగుల నివారణతో చిన్నారుల్లో రక్తహీనత నివారణకు, నీరసం, కడుపునొప్పి వంటి సమస్యలను అధిగమించవచ్చని పొన్నెకల్లు పీహెచ్‌సీ వైద్యురాలు వసంత రాజేశ్వరి అన్నారు. తుళ్లూరు మండలం రాయపూడి మెయిన్స్‌లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా మాత్రలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ చిన్నారుల్లో నులిపురుగుల కారణంగా ఎదుగుదల లోపం వచ్చి చదువులపై ప్రభావం కనిపించే అవకాశాలు ఉన్నందున ప్రతి చిన్నారికీ మాత్రలు అందజేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వల్లభాపురపు ప్రసాద్, అమృతవల్లీ, సకీరున్నీసా, ఆశాలు, సిబ్బంది పాల్గొన్నారు.

లోపాలు లేని ఓటర్ల జాబితా తయారీయే లక్ష్యం

అడిషనల్ కమిషనర్ హేమమాలిని

మంగళగిరి: ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా కార్పొరేషన్ పరిధిలో లోపాలు లేని ఓటరు జాబితాల రూపకల్పనే లక్ష్యమని, ఇందు కోసం ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని అడిషనల్ కమిషనర్ హేమమాలిని అన్నారు. గురువారం ఆమె నగరంలోని కోనేరు వీధి 181వ పోలింగ్ కేంద్రం పరిధిలో జరిగిన ఇంటింటి ఓటరు సర్వేలో పాల్గొని ఓటర్ల నమోదు ప్రక్రియను పరిశీలించారు. అడిషనల్ కమిషనర్ మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితాలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా జాబితా సిద్ధం చేయాలనే ఉద్దేశంతో ఎన్నికల సంఘం ఇంటింటి ఓటర్ల సర్వే చేపట్టాలని సూచించిందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేర కు నగరంలోని డివిజన్లలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, కొత్తగా అర్హులైన వారికి ఓటు హక్కు కల్పించనున్నట్లు తెలిపారు. ఒక వ్యక్తికి రెండు చోట్ల ఓటు హక్కు ఉంటే ఆ వ్యక్తి ప్రతిపాదనకు అవసరమైన చోట ఓటు హక్కు ఉంచి అవసరం లేనిచోట తొలగిస్తున్నట్లు తెలిపారు. 18 ఏళ్ల నిండిన వారిని ఓటరుగా నమోదు చేస్తున్నామన్నారు.

విత్తనశుద్ధితో తెగుళ్ల నుంచి రక్షణ

వడ్డమాను(తాడికొండ): విత్తనశుద్ధితో పంటలో ఆశించే తెగుళ్ల నుంచి పంటను కాపాడుకోవచ్చని తుళ్లూరు మండల వ్యవసాయాధికారి కె శ్రీరంజని అన్నారు. గురువారం తుళ్లూరు మండలం వడ్డమాను గ్రామంలో నిర్వహించిన వైఎస్సార్ పొలం బడి కార్యక్రమంలో భాగంగా ఆమె రైతులకు విత్తనశుద్ధిపై అవగాహన కల్పించారు. విత్తనశుద్ధి చేయడం ద్వారా మట్టి, విత్తనం నుంచి వ్యాప్తి చెందే తెగుళ్లు, కీటకాలను నివారించడంతోపాటు విత్తనాలు అంకురోత్పత్తి, పెరుగుదల ప్రారంభ, ఏకరీతిస్థాపన పెరుగుదల ఉంటుందన్నారు. విత్తనం నాటే ముందు మొలక శాతాన్ని పరీక్షించి నాటుకోవాలన్నారు. రైతులకు విత్తనశుద్ధిపై ప్రయోగాత్మకంగా వివరించారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే)



మంగళగిరి: నగరం శరవేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) తెలిపారు. నగరంలోని ఏపీఎస్పీ ఆరో బెటాలియన్ క్యాంప్ సమీపంలోని శ్రీనివాసకాలనీ, శ్రీరామ్‌నగర్‌లలో గ్రావెల్, జీఎస్బీ రహదారుల నిర్మాణ పనులను ఎమ్మెల్యే గురువారం పరిశీలించారు. స్థానికులు ఎమ్మెల్యే ఆర్కే దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని నగరపాలక సంస్థ అధికారులకు సూచించారు. ఇప్పటికే శ్రీనివాసకాలనీలో కామన్ సైట్‌లను పరిరక్షించేందుకు చుట్టూ ప్రహరీ నిర్మాణంతోపాటు గ్రావెల్ తోలించి చదును చేసినట్లు తెలిపారు. కాలనీల్లో నిర్మాణంలో ఉన్న పార్కులను ఈనెలాఖరు నాటికి పూర్తిస్థాయిలో అభివృద్ధి పర్చి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ప్రధానంగా రహదారులు పూర్తిస్థాయిలో నిర్మాణం జరిగేలా గ్రావెల్, సీసీ, బీటీ రోడ్లు పనులు చేపట్టడం జరిగిందన్నారు. కార్పొరేషన్ పరిధిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు శాశ్వతంగా పరిష్కరించేందుకు నూతన పంప్ హౌస్‌ను నిర్మించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ డీఈ కృష్ణారెడ్డి, శ్రీనివాసకాలనీ, శ్రీరామా నగర్ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఇండియన్ బ్యాంక్, మంగళగిరి బ్రాంచి, డి.నెం.1448, గౌతమ్‌బుద్ధ రోడ్డు, మంగళగిరి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522503.

BANKING THAT'S TWICE AS GOOD

అనుబంధం-IV {రూల్-8(1)} స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(12) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఇండియన్ బ్యాంక్, మంగళగిరి బ్రాంచి యొక్క అధీకృత అధికారి ఋణగ్రహీత: శ్రీ గంజి మురళీనారాయణ (ఋణగ్రహీత) మరియు శ్రీమతి గంజి లక్ష్మీ పద్మావతి (సహ-ఋణగ్రహీత), హోమ్‌లోన్ అకౌంట్ నెం. 7071524330, హోమ్‌లోన్ ప్లస్ అకౌంట్ నెం. 7087014933, మరియు మెస్సర్స్ షణ్ముఖ గోల్డ్ వర్క్స్ (ఋణగ్రహీత), శ్రీ గంజి షణ్ముఖ (సంస్థ యొక్క యజమాని) SOD Ind SME secure Loan A/c. No. 7101263262 క్రింద వారిని మొత్తం బకాయి హోమ్‌లోన్ క్రింద రూ.26,24,635/- (అక్షరాల ఇరవై ఆరు లక్షల ఇరవై నాలుగు వేల ఆరు వందల ముప్పై ఐదు రూపాయలు మాత్రమే) మరియు హోమ్‌లోన్ ప్లస్‌లోన్ క్రింద రూ.3,27,079/- (అక్షరాల మూడు లక్షల ఇరవై ఏడు వేల డెబ్బై తొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు SOD Ind SME secure క్రింద రూ.13,29,865/- (అక్షరాల పదమూడు లక్షల ఇరవై తొమ్మిది వేల ఎనిమిది వందల అరవై ఐదు రూపాయలు మాత్రమే) నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా కోరుతూ ది.11.04.2023 న డిమాండ్ నోటీసు జారీ చేసినారు.

ఋణగ్రహీత మరియు హామీదారులు నోటీసులో పేర్కొన్న బకాయిసొమ్ము తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. ఋణగ్రహీతకు, హామీదారునికి మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు చట్టము నందలి సెక్షన్ 13(4) ననుసరించి రూల్ 8 మరియు 9 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని 8 ఆగస్ట్ 2023న స్వాధీనం చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకాన్ని, ముఖ్యముగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరు ఎట్టిలావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తికి సంబంధించి ఎట్టి లావాదేవీలైనను 11.04.2023 తేదీనాటికి బకాయి హోమ్‌లోన్ క్రింద రూ.26,24,635/- (అక్షరాల ఇరవై ఆరు లక్షల ఇరవై నాలుగు వేల ఆరు వందల ముప్పై ఐదు రూపాయలు మాత్రమే) మరియు హోమ్‌లోన్ ప్లస్‌లోన్ క్రింద రూ.3,27,079/- (అక్షరాల మూడు లక్షల ఇరవై ఏడు వేల డెబ్బై తొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు SOD Ind SME secure క్రింద రూ.13,29,865/- (అక్షరాల పదమూడు లక్షల ఇరవై తొమ్మిది వేల ఎనిమిది వందల అరవై ఐదు రూపాయలు మాత్రమే) మరియు వడ్డీ (ఒకవేళ డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా జమలు ఉంటే అవి తగ్గించబడును) మొ॥నవి ఇండియన్ బ్యాంక్ వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

తనఖావుంచిన ఆస్తులు

గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ జిల్లా, మంగళగిరి మునిసిపల్ ఏరియా, మంగళగిరి గ్రామము, డి.నెం.205, 11వ వార్డు, అసెస్‌మెంట్ నెం.1023015024, డోర్ నెం.11-441 నందు శ్రీ గంజి మురళీనారాయణకి చెందిన 155 చ॥గ॥ లేదా 130.20 చ॥మీ॥ విస్తీర్ణముగల స్థలము మరియు అందులో నిర్మించిన ఆర్‌సిసి భవనమునకు సంబంధించిన సహా యావత్తు. దీనికి హద్దులు: తూర్పు: బజారు; దక్షిణం: 4 గజాల బజారు; పడమర: బాదాటి నారాయణ యొక్క స్థలము; ఉత్తరం: ఫౌండేషన్ శేలు రమణ.

తేది: 08.08.2023, ప్రదేశం: మంగళగిరి సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

Union Bank of India

తాడేపల్లి బ్రాంచి, డి.నెం.11ఏ-10-3-1-1, హైదే ఫ్లవర్స్ ఎదురు, యన్‌హెచ్-5, రాఘవేంద్ర నగర్, ఫేజ్ రోడ్ నగర, తాడేపల్లి, గుంటూరు జిల్లా, ఫోన్: 9648889992

E Mail: ubin0823384@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన. [illegible]

1) ఋణగ్రహీత(లు)/ సహహామీదారు(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు) : [illegible]

బకాయి మొత్తం : ది.31-07-2023 నాటికి రూ.30,70,436/- [illegible] మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు.

స్థిరాస్తి వివరములు : (ది.10-02-2006 నాటి విక్రయ దస్తావేజు నెం.693/2006 ప్రకారం) [illegible]

రిజర్వు ధర : రూ.48,31,000/- ధరావత్తు సొమ్ము : రూ.4,83,100/- బిడ్ పెంపుదల : రూ.48,000/-

విక్రయమునకు సంబంధించిన నియమ నిబంధనల వివరములకు దయచేసి బ్యాంక్ సంబంధించిన లింక్ www.unionbankofindia.com ను దర్శించగలరు. [illegible]

ప్రదేశం : గుంటూరు, తేది : 10-08-2023 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తాడేపల్లి బ్రాంచి, గుంటూరు జిల్లా.